# మా బాధ్యత నిర్వహించాం.. ఇక మీ చేతుల్లోనే ఉంది..!

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా కుల సర్వే నిర్వహించి శాసన సభలో చట్టం చేసి గవర్నర్ దగ్గర ఆమోదం కోసం పంపామని.. ప్రస్తుతం రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మార్చి 30 నుంచి గవర్నర్ దగ్గరకు వెళ్ళిన బిల్లులు ఇంత వరకు ఆమోదం పొందలేదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు లేక రెండు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో బిల్లులు పాస్ చేసుకున్నట్లు చెప్పారు. నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండటం, తదుపరి చర్యలు తీసుకపోవడం వల్ల అమలు జాప్యం జరుగుతుందన్నారు. న్యాయ స్థానాల్లో పోరాటాలు చేస్తాం.. హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు.. అన్ని రకాల పోరాటాలు జరిగే సందర్భంలో తెలంగాణ బలహీన వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి మాదిగ దండోరా, మాల మహానాడు, బీసీ సంఘాలు ఐక్య సమితిగా బంద్‌కి పిలునిచ్చారన్నారు. వారికి అభినందనలు తెలిపారు.

బంద్ ప్రశాంతంగా జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.. "రవాణా శాఖ మంత్రి గా అన్ని రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు బస్సులు కూడా బంద్ చేసుకోవడం జరిగింది. ప్రజలకు అసౌకర్యం అయినప్పటికీ బంద్ ప్రభుత్వాలపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా బండి సంజయ్, కిషన్ రెడ్డిలు, బీజేపీ ఎంపీ లంతా తెలంగాణ బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు కేంద్రానికి చెప్పే ప్రయత్నాలు చేయాలి. రిజర్వేషన్లు అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా బలహీన వర్గాలకు న్యాయం చేసిన రాష్ట్రంగా మీ నాయకత్వంలో ఇచ్చే ప్రయత్నం చేయండి. లేదా తెలంగాణ ప్రజల ముందు దోషిగా



నిలబడే పరిస్థితి వస్తుంది.. కేంద్రంలో బాధ్యత మీది.. రాష్ట్రంలో మా బాధ్యత నిర్వహించాం.. నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలి. ఏ న్యాయస్థానంలో అయినా మేము వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉన్నాం.. బంద్ లో పాల్గొన్న ప్రజలకు అభినందనలు.." అని పొన్నం వ్యాఖ్యానించారు.



## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

- తెలంగాణలో కొనసాగుతున్న బీసీ సంఘాల బంద్
- రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాల ఆందోళన

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం రెండు అధికారంలో ఉన్నా బీసీ లకు న్యాయం చేసేది సోయి లేక బీసీ ల మీద దొబ్బులాట ఆడుతున్నాయని అన్నారు.ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ బంధు బస్సు డిపోలా వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో సందబోయిన ఎల్లయ్య యాదగిరి ఎల్లయ్య ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్బర్ పేట్ భూంపల్లి మండలం లో సంపూర్ణంగ బంద్ బీసీ ఎస్సి ఎస్టీ సంఘులు అఖిల పక్షం వివిధ రాజకీయ పార్టీలు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోరుతూ బంద్
- 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టసవరణ చేయాలని డిమాండ్
- బీసీ సంఘాల బంద్‌కు అన్ని రాజకీయ పార్టీల మద్దతు
- బంద్‌కు మద్దతు తెలిపిన వ్యాపార, వాణిజ్య సంస్థలు
- బీసీ సంఘాల బంద్‌కు మద్దతుగా పలుచోట్ల నిరసనలు
- అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్
- ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా డిపోల ముందు బైఠాయింపు
- ఎక్కడికక్కడ డిపోలకే పరిమితమైన బస్సులు

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 18**

తెలంగాణలో కొనసాగుతున్న బీసీ సంఘాల బంద్అక్బర్ పేట్ భూంపల్లి మండలకేంద్రం లో వివిధ పార్టీ ల నాయకులు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బీసీ బిడ్డ పోతనక రాజయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ ఇప్పుడే 42శాతం సాధాంచాలి మేమేంతో మాకు అంత అని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వ లు స్పందించి బీసీ రిజర్వేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం లేదంటే బీసీ ఉద్యమాన్ని తీవ్రరతం చేస్తాం రాష్ట్ర బీసీ జేఏసీ ఏపిలుపు ఇచ్చిన సిద్దిపేట జిల్లా లో ఉదృతం చేస్తామని మరో బీసీ నేత చింతల కృష్ణ దిడ్డి సాయికిరణ్ పేంటీ కిషన్ నేత అన్నారు .సా.5 గంటల వరకు బంద్ కొనసాగుతుందన్న బీసీ సంఘాలుఈ కార్యక్రమం లో బీసీ ఎస్సి ఎస్టీ సంఘాల ప్రతి నిధులు కాలేరు శ్రీనివాస్ శేర్ల కైలాస్ పాతురి వెంకటస్వామి పాపని సురేష్‌గౌడ్ ధర్మారం భూచ్చయ్య జీడిపల్లి రవి బోరేం యాదగిరి బొడ్డు శివ గుజ్జెటి విజయ్ పెర్కా మధు బత్తుల రాజు రవీందర్ రెడ్డి మడ్డి బాల్ నర్సాగౌడ్ రమేశంపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు



## అఖిల పక్షం ఆధ్వర్యంలో బీసీ బంద్ ప్రశాంతం

**దుబ్బాక సిద్దిపేట పవర్ అక్టోబర్ 18**

ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా బీసీ బంద్ పిలుపు మేరకు మద్దతిచ్చిన దళిత రత్న అవార్డు గ్రహీతఎమ్మార్పీఎస్‌రాష్ట్రకార్యదర్శిసిద్ధినిరాజ మల్లయ్య మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు కమటం స్వామి చౌదం జీవన్ ర్యాకం లక్ష్మణ్ బీసీ సంఘం నాయకులు జంగి బిక్షపతి ముదిరాజ్ మంతురి శ్రీనివాస్ మంతురి వేణు బొడ్డు శివ ఎండీ సాధక్ జిగిరి రాజయ్య గౌడ సంఘం నాయకులు తీగల స్వామి గౌడ్ ఆగం లక్ష్మణ్ సిద్ధిని పెద్దరాజు కమటం రమేష్ రేకం నర్సింలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు వచ్చిన నేటికీ రాజ్యాధికారానికి దూరంగా ఉన్నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారంలో వాటా కోసం మేమె ఎంతో మాకు అంత వాటా అనే లక్ష్యంతో రాజ్యాంగంలో పొందుపరిచిన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగింది కావున వెంటనే ఇతర పార్టీల నాయకులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు బిసి బిల్లు సత్వరమే ప్రవేశపెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం జై భీమ్ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ ఐక్యత వర్ధిల్లాలి తదితరులు పాల్గొన్నారు



## మెఫెంటర్మిన్ ఇంజెక్షన్ల దుర్వినియోగంపై దాడి

- సికింద్రాబాద్‌లో భారీ నిల్వలు స్వాధీనం

**సికింద్రాబాద్, అక్టోబర్ 18 ( సిద్దిపేట పవర్) :**

జిమ్‌లలో బాడీబిల్డింగ్ కోసం హృదయ ఉద్దీపక మందులను దుర్వినియోగం చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు భారీగా దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ నామలగుండులోని ఎం.నరేష్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న టెర్మిన్ ఇంజెక్షన్లు మరియు టెర్మివా ఇంజెక్షన్లును స్వాధీనం చేసుకున్నారు.ఈ ఇంజెక్షన్లు సాధారణంగా రక్తపోటు తగ్గిన రోగులకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగిస్తారు. అయితే ఇటీవల జిమ్ లలో శరీర దృఢత కోసం యువత వీటిని దుర్వినియోగం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచి విక్రయించినందుకు సంబంధితులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ప్రజలు ఇలాంటి హానికరమైన ఇంజెక్షన్లు లేదా డ్రగ్స్ వాడరాదని, ఎవరైనా అక్రమ విక్రయాలు గమనించినట్లయితే వెంటనే డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.త్వరగా బాడీ బిల్డప్ చేసుకోవాలని అత్యాశతో యువత ఈ ఇంజక్షన్లకు అలవాటు పడి మిస్ యూస్ చేయడం వలన గుండెపోటుకు సంబందించిన వ్యాధులకు అత్యధికంగా గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ మద్యకాలంలో వీటి వాడకం వలన మరణాల సంఖ్య పెరిగిందని భావిస్తున్నారు.



## దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

**చేర్యాల, అక్టోబర్ 18 (సిద్దిపేట పవర్)**

చేర్యాల సిఐ శ్రీను కేసు వివరాలు తెలియపరుస్తూ తరిగొప్పుల నరసింహులు తండ్రి యాదయ్య, వయస్సు 50 సంవత్సరాలు, నివాసం ముస్త్యాల, మండలం చేర్యాల. అతను ఇంటికి తాళం వేసి వెళ్లగా తేదీ: 04102025 నాడు రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి తన ఇంటిలో దొంగతనం చేసి బంగారు వస్తువులు, వెండి వస్తువులు దొంగలించుకుని పోయినారని ఫిర్యాదు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసిన చేర్యాల ఎస్ఐ నవీన్, కేసు పరిశోధనలో భాగంగా తేదీ: 17 102025 సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది చేర్యాల ఎస్ఐ నవీన్ మరియు సిబ్బందితో కలిసి ఎల్లమ్మ టెంపుల్ ఆవరణలో



వాహనాలు తనిఖీ చేయుచుండగా కేంచు శివ శంకర్, సాలూరి సిద్ధి రాములు(ముస్త్యాల గ్రామస్తులు) నిందితులు ఇద్దరు బైకుపై వచ్చి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకొని విచారించగా దొంగతనము చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి పై వస్తువులు రికవరీ చేసి పై ఇద్దరి నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించడం జరిగింది అని తెలిపారు..

## గాంధీనగర్ పోలీసుల కమ్యూనిటీ పోలీసింగ్..

**సికింద్రాబాద్, అక్టోబర్18 (సిద్దిపేట పవర్) :**

సమాజంలో నేరాల నిరోధం, ప్రజల్లో చట్ట అవగాహన పెంచే లక్ష్యంతో గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. గాంధీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లిఖిత్ సాయి కుమార్ బ్లూ కోల్ట్స్ సిబ్బందితో కలిసి ఫ్లోరా హోటల్ పక్కన ఉన్న జీహెచ్ఎంసీ పార్క్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ నేరాలు, ఎన్‌డిపీఎస్ చట్టం (మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం)పై అవగాహన కల్పించారు. అలాగే "నేను సైతం" సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను వివరించారు. ప్రతి పౌరుడు నేరాల నిరోధంలో భాగస్వామ్యులు కావాలని, అనుమానాస్పద




వ్యక్తులు లేదా ఘటనలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ లిఖిత్ సాయి కుమార్ సూచించారు.పోలీసులతో ప్రజల అనుబంధం మరింత బలపడేలా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.



## మిరుదొడ్డి మండల కేంద్రంలో తెలంగాణ బంద్ ప్రశాంతంగా జరిగింది.

**సిద్దిపేట పవర్ అక్టోబర్ 18 మిరుదొడ్డి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం మీరుదొడ్డి మండల కేంద్రంలోని బిసి బందు పిలుపు మేరకు పార్టీలక తీతంగా కులాలక అతీతంగా ప్రతి ఒక్కరు మద్దతు తెలిపి విద్యా సంస్థలు వాణిజ్య సంస్థలు ప్రతి ఒక్కరు బందు చేసి విజయవంతం చేశారు అనంతరం బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ 42.శాతం రిజర్వేషన్ ప్రభుత్వం అమలు చేస్తే అగ్రకులాలు అందరు కలిసి కోర్టు వెళ్లి స్టే తీసుకు రావడం ఎంత మట్టుకు కరెక్టు అని ఇంకెన్నాళ్లు బీసీ కులాలను అణచి సుకుంటూ పోతారు అని బీసీ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా ప్రభుత్వం దృష్టి సారించి బీసీ సంఘాల నాయకులకు న్యాయం చేయాలి చెప్పిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండల బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## గునూర్ మండలంలో బిసి బంద్‌కు పూర్తి మద్దతు

**నంగునూరు, అక్టోబర్ 18(సిద్దిపేట పవర్)**

శనివారం రోజు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునివ్వగా నంగునూరు మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద బస్సులు బంద్ చేయించి నిరసన తెలిపి అనంతరం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలకు వెళ్లి బందు చేయించడం జరిగింది. ప్రైవేట్ విద్యాసంస్థలు, దుకాణాలు, వైన్ షాప్లు, బ్యాంకులు పెట్రోల్ బంకులు ఇతర వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించారు. నర్మెట్ట గ్రామంలో రాజకీయ పార్టీలకు అతీతంగా, కులాలకు అతీతంగా శనివారం రోజు నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి స్కూల్ బందు చేపించడం జరిగింది. అలాగే వ్యాపార సముదాయలు, కిరాణా షాపులు, దుకాణాలను బందుచేయించటం జరిగింది గ్రామంలో షాపులవారు బందుకు పూర్తిస్థాయిలో సహకరించడం జరిగింది. మండలంలో అన్ని గ్రామాల్లో బిసి బందుకు ప్రజలు మద్దతు పలికారు.



